# ప్రపంచీకరణమా! ఎక్కడ నువ్వు!

ముదిగంటి సుజాతారెడ్డి

కథ

*"గ్యాస్ అయిపోయిందండి-" కంప్యూటర్ ముందు బిజీగా వున్న రవీందర్‌తో అంది మీరా. ఆమె గొంతులో నిస్సహాయత ధ్వనించింది.*

*"గ్యాస్ అయిపోతె ఫోను నెంబరుంది గద! ఫోను చెయ్యి తెచ్చిపడేస్తాడు" రవీందర్ కంప్యూటర్ మీదినుంచి కండ్లు తిప్పకుండానే అన్నాడు. రవీందర్‌కు చిరాకేసింది. -ఏమిటి? చీటిమాటికి నిస్సహాయత! మీరాలో!*

"ఫోను చేయకుండానే మీతో చెప్తున్నాననుకుంటున్నారా! ఫోను చేస్తే గ్యాసు లేదు, షార్టేజి అన్నారు. ఇరవై రోజులకి వస్తుంది. బుక్ చేస్తున్నాను మీ పేరుతో" అన్నారు.

"పోనీ! కరెంటు స్టౌ మైక్రోవేవ్ వున్నాయి కద! ఆందోళనెందుకు? అవి వాడు" అన్నాడు రవీందర్ అదేమంత సమస్య అన్నట్లుగా.

"అబ్బ! గంటయిందండి కరెంటు లేదు. ఈరోజు ఈ ఏరియాలో కరెంటు వుండదని నిన్నటి పేపర్‌లోనే వచ్చిందట నర్సమ్మ- పనిమనిషి చెప్పింది!" మీరా గొంతులో నిస్సహాయత స్థానంలో కొంచెం ఏడ్పు కూడా చోటు చేసుకున్నట్లనిపించింది రవీందర్‌కు. అప్పుడు కంప్యూటర్ మీదినుంచి కండ్లు తిప్పక తప్పలేదు అతనికి. ఆ పనేమిటో కంప్యూట ర్లో ఈరోజు పూర్తి చేయాలనుకున్నాడు రవీందర్ కాని ఇల్లాలు కష్టాలు అతన్ని పనిచేసుకునిచ్చేటట్లు లేవు. తపోభంగమైనట్లుగా రవీందర్ కంప్యూటర్ ముందు నుంచి లేచాడు. వంటింటి సమస్య లు దేశాభివృద్ధికెట్లా అడ్డంకులవుతాయో అతనికిప్పుడు తెలిసివచ్చింది. చిరునవ్వు ముఖంమీదికి తెచ్చిపెట్టుకున్నాడు.

"ఇంతదానికే పరేషానయితే ఎట్ల మీరా! ఈరోజు హోటల్ నుంచి భోజనం తెప్పించుకుందాం!" అన్నాడు రవీందర్.

"సరే!ఇడ్లీలు హోటల్ నుంచి తెప్పించి పిల్లల్ని స్కూలుకు పంపాను. సరే! మధ్యాహ్నం రాత్రికీ హోటల్ నుంచే భోజనం తెప్పిస్తాను. టీ, కాఫీకైనా గ్యాస్ కావాలా? లేదా?" మీరా ముఖంమీద చిరాకు నిస్సహాయతలు అలుముకొనివున్నాయి.

"పోనీ! డ్రైవర్‌ను బజారుకు పంపించి చిన్న గ్యాస్ సిలిండర్‌తో స్టౌలు దొరుకుతాయి. అవి తెప్పించు. దాని మీద టీలు కాఫీలు కానియ్యి"తేలికగా అన్నాడు రవీందర్.

"దుకాణాలు పదిన్నర పదకొండుకు గాని తెరువరట!- డ్రైవర్ చెప్పాడు" అంది మీరా ఈసారి కోపంతో.

దాంతోపాటు మీరా కండ్లల్లో నీటిపొర ఏర్పడటం రవీందర్ పసిగట్టాడు. తుఫానుకు ముందు ఏర్పడే వాయుగుండంలా ఆ కన్నీటిపొర అతన్ని చలింపజేసింది.

"ఇట్లా అప్‌సెట్ అయితే పనులు కావు! సహనం కావాలి బేబీ!" అన్నాడు రవీందర్ నవ్వుతూ అమెరికన్ స్టైల్‌లో.

ఇంతలో నర్సమ్మ ఉరుక్కుంట వచ్చింది. "అమ్మా! గ్యాస్ ఒచ్చింది! డ్రైవర్ రెండింతలు ధర కడ్తే గ్యాస్ ఇచ్చింద్రంట తెచ్చిండు!" అంది.

"అంటె బ్లాక్‌లోనా!..." ఆశ్చర్యంగా అంది మీరా.

"గంతే అనుకోండ్రి... ఏమైతాంది గ్యాస్ దొరికింది గద!" అంది నర్సమ్మ వంటింట్లోకి దారి తీస్తూ.

బ్లాక్ మార్కెట్! లంచాలు!

డబ్బు పెడ్తే దొరకని వస్తువు లేదిక్కడ!-

"ఇట్లా వంకర దారులు తొక్కాలంటే మనమూ వంకర దారుల్లో డబ్బు సంపాదించాలె!"- నిట్టూర్చింది మీరా.

రవీందర్ స్వదేశానికి రావాలి...మాతృభూమి అభివృద్ధికి తానో సమిధను అర్పించాలనే ఉద్దేశంతోనే మూటాముల్లె సర్దుకొని సకుటుంబంగా తిరిగివచ్చాడు. అతని ప్రయాణ సన్నాహం చూసి స్నేహితులు హెచ్చరించారు బాగానే.

"ఒరే! మాతృభూమి అనీ- సేవ అనీ అభివృద్ధిలో పాలు పంచుకుంటాననీ మురికిని కడిగేస్తాననీ బురదను తుడిచేస్తాననీ భీష్మ ప్రతిజ్ఞలు చేసి వెళ్ళినవాళ్ళు ఎంతోమంది వున్నారు. అక్కడి వాతావరణం పడక తోకముడుచుకొని వెనుకకు వచ్చేసారు. నువ్వేం కొత్తకాదు. హిస్ట్రీ ఈజ్ రిపీటింగ్. వెళ్ళరా వెళ్ళు!" అన్నారు. వాళ్ళ మాట లన్నీ విని రవీందర్ జ్ఞానిలాగా చిరునవ్వు నవ్వాడు.

"ఇప్పుడు ఇండియా మునుపటి ఇండియా కాదురా! ఇండియా ఈజ్ షైనింగ్! అని ప్రపంచమంతా పొగిడేస్తున్నది. పట్టించుకోరా మీరు! చైనా సైతం మనవైపు చూస్తున్నది! ఎరుకేనా! నేనీ విషయంలో లీడింగ్! తర్వాత మీరంతా నన్ను అనుసరిస్తారు!" అని రవీందర్ ఆలస్యం చేయకుండా ఏయిర్ ఇండియా విమానం ఎక్కి హైద్రాబాద్ ఇంటర్నేషనల్ ఏయిర్ పోర్టులో దిగాడు.

హైద్రాబాదు జూబ్లీహిల్స్ ఏరియాలో గాంధీపురంలో ఓ అందమైన మేడను నెలకు ముప్పై వేలకు కిరాయికి తీసుకున్నాడు. ఇంటిముందు పెద్ద లాన్ మొక్కలు పూలు! లోపల విశాలంగా హాలు. అంతా మార్బుల్ ఫ్లోరింగ్! పాలనురుగులు కక్కే తెల్లని గోడలు అందమైన విశాలమైన బాత్రూమ్‌లు... బెడ్రూమ్‌లు!



"ఇల్లు అందంగా లేదు!- భార్యవైపు గర్వంగా చూసాడు రవీందర్.



"మీరా! అమెరికాలోని ఇల్లు ఎంత ఇరుగ్గా వుండేది! ఈ ఇల్లు విశాలంగా లేదు! అక్కడ గార్డెన్లో పనిచేసి నీకు నడుం పడిపోయేది. ఇక్కడ మాలి వున్నాడు గార్డెన్ చూసుకోవడానికి! నువ్వు లాన్ మూవ్ చేయలేదని కంప్లయింట్ చెయ్యటం వుండదు... నువ్వు సమ్మర్లో నీళ్ళ షార్టేజీ వున్నప్పుడు చెట్లకు నీళ్ళు గుప్పేస్తున్నావని నిను జెయిల్లో తోసేయాలనుకునే వక్కింటివాళ్ళుండరిక్కడ తెల్సిందా! వంటింట్లో ఘాటుగా అల్లం ఎల్లిపాయ ముద్దను వేసి చికెన్ కర్రీ చేయలేక నువ్వెంత బాధపడేదానివి గుర్తుందా! ఆ బాధలేవీ వుండవు ఇక నీకు! గట్టిగా చారులో పోపు పెడితే ఇల్లు కాల్చేస్తున్నావని ఫైర్ ఇంజన్వాళ్ళు వస్తారేమో నన్న భయంలేదిక్కడ నీకు! తోటమాలి ఇంటివనులకు పనిమనుషులు వంటకు హెల్పర్ కారుకు డ్రైవర్ గేటుదగ్గర వాచ్మ్యాన్ ఇంకా ఎవరు కావాలన్నా ఏం కావాలన్నా అన్నీ దొరుకుతాయి ఇక్కడ నీకు! మహారాణిలా కాలు మీద కాలేసుకొని హాయిగా కూర్చోవచ్చు నువ్వు...!" రవీందర్ పెద్ద ఉపన్యాసం దంచేసాడు.

"సరేలెండి!పిల్లలు స్కూలు అడ్మిషన్లు చూడండి ముందుగా. మంచి స్కూలు చూడండి!" అంది మీరా రవీందర్ ఉత్సాహంతో బూడిదను చల్లుతూ.

పిల్లల స్కూలు వ్యవహారమంతా అమెరికాలో మీరానే చూసుకునేది. లెక్కల ట్యూషన్లు అనీ సంగీతం డ్యాన్స్ స్కూలనీ పెయింటింగ్ క్లాసులనీ ఆ బాదరబందీలన్నీ మీరా కారులో డ్రైవ్ చేసుకుంటూ పిల్లల్ని చేరవేస్తూ తనే చూసుకునేది. ఏ బాధా లేకుండా రవీందర్ పొద్దున్నే ఆఫీసుకు పోయి ఏ చీకు చింతా లేకుండా రోజంతా పనుల్లో మునిగిపోయేవాడు.

"ఆc....ఆ!.... స్కూలు చూసాను. పిల్లలకి చెరో యాభైవేలు డొనేషన్ కట్టమన్నారు. మళ్ళా నెల నెల ఫీజులు మూన్నెళ్ళ ఫీజులు ట్యూషన్ ఫీజులు వేరేనట! పిల్లల్ని కారులో తీసుకపోవటానికి కార్ డ్రైవర్ని పెట్టాను. డ్రైవరే పిల్లల్ని స్కూలుకు తీసుకుపోతాడు ట్యూషన్లకు తీసుకపోతాడు! అంతా అతడే చూసుకుంటాడు. నీకేం పని వుండదు. ఒకే!" రవీందర్ మీరావైపు చూసాడు. అతని కండ్లు సంతోషంతో మెరిసిపోతున్నాయి.

"సరేలెండి! ఇక్కడ డ్రైవ్ చేయమన్నా నేను చేయలేను ఈ గతుకుల రోడ్లమీద పిచ్చి రష్లో" అంది మీరా తల నొక్కుకుంటూ.

ఇల్లు పనిమనుషులు పిల్లలకు స్కూలు అంతా సెట్ అయింది. మరోవైపు రవీందర్ తన కంపెనీ పెట్టుకోవటానికి స్థలం కోసం వేట ప్రారంభించాడు. అతని వేట ఫలించటానికి ఎక్కువ రోజులేం పట్టలేదు.

"మీరా! ఆఫీసుకోసం స్థలం దొరికినట్లే! ఇక్కడో డెంటిస్ట్ బాబూరావు అని వున్నాడట. అతడు పేరుకే డాక్టరట. ప్లాట్లు స్థలాలు కొంటూ అమ్ముతూ వుంటాడట. రియల్ ఎస్టేట్ బిజినెస్ నడుపుతాడట. అతనికి నాక్కావల్సిన స్థలం వివరాలు చెప్పాను. అటువంటి ప్లాటు వుందని చెప్పాడు. రేపో మాపో ఆ ప్లాటు రిజిస్ట్రేషన్ అయిపోతుంది! వెంటనే అక్కడో బిల్డింగ్ కట్టుకుంటే మన ఆఫీసు పనులు ప్రారంభమవుతాయి..." రవీందర్ ఉత్సాహంగా అన్నాడు.

"బాగానే వుంది! పిల్లల సమస్యలు మీరేం పట్టించుకోవటం లేదు. పిల్లలు రోజూ ఏడుస్తున్నారండీ! స్కూలంతా గలీజుగా వుందట. బాత్రూమ్‌లు శుభ్రంగా లేవట. వాళ్ళు పెట్టే లంచ్లో పురుగులు వస్తున్నాయట! "మీరా ఇంకా ముగించనేలేదు రవీందర్ అందుకున్నాడు-

"మీరా! వాటన్నిటికీ పిల్లలు అడ్జస్ట్ కావాలె! అవుతారు! నువ్వు వర్రీ కాకు!- అన్నాడు" రవీందర్.

"ఏమోనండి! పిల్లలు బొత్తిగా తృప్తిగా లేరు. ఈ గలీజులో వుండలేమంటున్నారు. తిరిగిపోదాం అని లొల్లి!..." మీరా ముఖం దిగులుతో కన్పించింది.

"అబ్బబ్బ! మనం అంతకంటె మామూలు స్కూళ్ళల్లో చదువుకోలేదా! నేను చదివిన స్కూల్లో బాత్రూమ్ అంటే దేని పేరో తెలియదు. మేం అటువంటి స్కూల్లో చదివి ఇంతవాళ్ళం అయ్యామా లేదా!" రవీందర్ మీరా నోరు మూయించాడు.

తెల్లవారి రవీందర్ ఎప్పటిమాదిరిగానే కంప్యూటర్ ముందల బిజీగా వున్నాడు. మీరా చిన్నబోయిన ముఖంతో రవీందర్కు ఎదురుగా నిలబడింది. రవీందర్ తలెత్తకుండానే అడిగాడు.

"మళ్ళా ఏమైంది మీరా!" విసుక్కున్నట్లుగా వుందతని గొంతు.

"డ్రైవర్ రాలేదండి! పిల్లల స్కూలు టైమ్ అవుతున్నది" ఏం చేయాలిప్పుడు అన్నట్లుగా మీరా గొంతు నిస్సహాయంగా వుంది.

"అబ్బా! డ్రైవర్కు ఏ జ్వరమో వచ్చి వుంటుంది-"

"కాదండి! డ్రైవర్ పెద్దమ్మ తోటికోడలు మనుమరాలి పెండ్లి వుందని తోటమాలితో నిన్న చెప్పాడట..."

"సరే! ఏఆటోనో మాలితో తెప్పించి పిల్లల్ని స్కూలుకు పంపించు" అంతమాత్రం ఆలోచించలేవా?-అన్న అర్థం ధ్వనించింది అతని గొంతులో.

"సరే! ఆటోలో పోయి ఆటోలోనే రమ్మంటాను. ఇక ఈరోజు ట్యూషన్కు పోవద్దంటాను" దిగులుగా అక్కడ్నుంచి కదిలింది మీరా. ఆమె అడుగులు మందంగా పడ్తున్నాయి.

రవీందర్ కంప్యూటర్ ముందు నుంచి లేచి మీరా వెంట నడిచాడు.

"చియరప్! మీరా! ఇంతదానికే నిరుత్సాహవడ్తే ఎట్లా! అన్నాడు రవీందర్. అతడు మీరా పక్కన నిలబడి పిల్లల్ని ఆటోలో స్కూలుకు పంపించాడు.

"ఈరోజు ప్లాటు రిజిస్ట్రేషన్ వుంది- డ్రైవర్ రాలేదు. ఎట్లా?..." అనుకున్నాడు దిగులుగా రవీందర్. కాని వెంటనే నిరుత్సాహాన్ని చంపుకున్నాడు. తనో ఆటోని తెప్పించుకొని రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెళ్ళిపోయాడు.

"ప్లాటు ఓనర్కు మరో కోటి రూపాయలు ఇచ్చారు. కాని యాభై లక్షల విలువకే ప్లాటు రిజిస్ట్రేషన్ ఉంటుంది. అట్లా మీకు ఖర్చుతక్కువవుతుంది" అన్నాడు డెంటిస్ట్ బాబూరావు రవీందర్ను పక్కకు తీసుకెళ్ళి రహస్యంగా.

ఈ తిరకాసు ఎందుకో అర్థంకాలేదు రవీందర్కు.

"అబ్బబ్బ! మనం అంతకంటె మామూలు స్కూళ్ళల్లో చదువుకోలేదా! నేను చదివిన స్కూల్లో బాత్రూమ్ అంటే దేని పేరో తెలియదు. మేం అటువంటి స్కూల్లో చదివి ఇంతవాళ్ళం అయ్యామా లేదా!" రవీందర్ మీరా నోరు మూయించాడు.

తెల్లవారి రవీందర్ ఎప్పటిమాదిరిగానే కంప్యూటర్ ముందల బిజీగా వున్నాడు. మీరా చిన్నబోయిన ముఖంతో రవీందర్కు ఎదురుగా నిల బడింది. రవీందర్ తలెత్తకుండానే అడిగాడు.

రవీందర్‌కు ఈ వ్యవహారమంతా తలనొప్పిగా తయారైంది. కోటి రూపాయలు పోసికొన్నాడు! ఈ మోసమేమిటి! రవీందర్ అసలు విషయ మేందో అడుగుదామని అడిగి తేల్చుకుందామని బాబూరావు ఆఫీసుకు వెళ్ళాడు. ఆఫీసుకు తాళమేసివుంది. తర్వాత బాబూరావు ఇంటికి వెళ్ళాడు. ఇంట్లో లేడని తెలిసింది. ఊరికెళ్ళాడు. నాలుగు రోజుల్లో వస్తాడని అన్నారు ఇంట్లోవాళ్ళు. బాబూరావు ఇంటిచుట్టూ తిరగ్గా తిరగ్గా ఒకరోజు పొద్దున ఇంట్లో దొరికాడు. చాల నెమ్మదిగా కూల్‌గా మాట్లాడాడు.

"దాంతో ప్రభుత్వాన్ని మోసం చేసినట్లు కదా?" అతని అంతరాత్మ ఘోషించింది. "ఇది మామూలేనండి. మీరేం వెనుకముందాడొద్దు" అన్నాడు డెంటిస్ట్ బాబూరావు.

"సరే! పద్ధతే ఇది కావచ్చును. అందరి పద్ధతిలోనే తానూ నడుస్తున్నాడు. అంతే!" రవీందర్ అంతరాత్మ నంగీకరింపజేసాడు. రిజిస్ట్రేషన్ జరిగిపోయింది. ఆఫీసువాళ్ళే కాగితాలన్నీ తయారుచేసారు. భూమి అమ్మిన రైతు వేలిముద్ర వేసాడు. సాక్షుల సంతకం, అయింది. చిరిగిన బట్టల్లో వున్న రైతును చూస్తే రవీందర్‌కు జాలేసింది. కాని తాను జాలి చూపించే అవసరం లేదనుకున్నాడు. "కోటి రూపాయలు లెక్కపెట్టటమన్నా వచ్చా ఈ రైతుకు. మరి ఈ కోటి రూపాయలను ఎట్లా మ్యానేజ్ చేసుకుంటాడో పాపం!" మరోసారి జాలిపడ్డాడు రవీందర్. సులభంగా తొందరగా రిజిస్ట్రేషన్ తతంగం అయిపోయినందుకు రవీందర్ సంతోషించాడు.

రవీందర్ ప్లాటులో భవన నిర్మాణానికి ఎక్కువ ఆలస్యం చేయలేదు. వెంటనే ప్లాను వేయించాడు పర్మిషన్ కూడా వచ్చేసింది. మున్సిపల్ ఆఫీసులో కొంత డబ్బు ఖర్చుపెట్టవలసి వచ్చింది. అప్పుడూ రవీందర్ ఆత్మ గొడవ చేసింది. కాని పనులు జల్దీ జరుగాలంటె ఇది మామూలే అని రవీందర్ దాని నోరు మూయించాడు. భవనం పునాదులకు ఓ మంచి ముహూర్తం చూసుకొని రవీందర్ పనివాళ్ళను తీసుకొని జాగా దగ్గరికి వెళ్ళాడు. మంచి ముహూర్తాలని పెద్ద విశ్వాసం లేకపోయినా నలుగురి కోసం ఏదో టైమ్ ఫిక్స్ చేయాలికదా- అనే ఉద్దేశంతో రవీందర్ ముహూర్తం చూపించాడు. ఆ ముహూర్తానికి భార్యాపిల్లలతో తవ్వే ఇద్దరు కూలీలతో ప్లాటు దగ్గరికి వెళ్ళాడు. కూలీలు గడ్డపారలను భూమిలోకి దింపారో లేదో ఓ మూడు కార్లు వేగంగా వచ్చి బర్రమని పెద్ద శబ్దం చేస్తూ ప్లాటు దగ్గర ఆగాయి. బిలబిలమని ఓ పదిమంది దిగారు.

"ఏయ్! ఎవర్రా తవ్వేదక్కడ" అరిచాడు వాళ్ళల్లో ఒకడు.

"ఇది నా భూమి. అక్కడ బోర్డు వుంది చూడలేదా?" అని కోపంగా రవీందర్ మీది మీదికి వచ్చాడు.

"నీదా! నేను కొన్నాను. నాకు రిజిస్ట్రేషనయింది" ధైర్యంగా రవీందర్ అతని కండ్లల్లోకి చూసాడు.

"ఏయ్! కండ్లు లేవా? అక్కడ చూడు ఏముందో చదువుకో" అన్నాడతడు దురుసుగా. మిగతా వాళ్ళందరూ వచ్చి అతనికి దగ్గరగా నిలబడ్డారు. అందరూ బలంగా వున్నారు. ముఖాల్లో క్రౌర్యం! సినిమాల్లో చూపించే గూండాల్లాగున్నారు! ఇంతలో ఓజీపు దూసుకొని వచ్చి ఆగింది. ముగ్గురు పోలీసులు దిగారు. రవీందర్ అతడు అన్న బోర్డు కోసం అటుయిటు తల తిప్పి చూసాడు. నిజంగానే బోర్డు వుంది. ఇంతకుముందు తనకది కన్పించనే లేదు". తను బాబూరావుతో వచ్చినప్పుడు అది అక్కడ వుందా?" డైలమాలో పడ్డాడు రవీందర్.

"సారీ!- నేనీ స్థలాన్ని డాక్టర్ బాబూరావు మధ్యవర్తిగా ఓ రైతు దగ్గర కొన్నాను..." రవీందర్ మాట పూర్తి కాకముందే దురుసుగా మాట్లాడిన తను పైపైకి వచ్చి అతని అంగీ కాలర్ పట్టుకొని-

"బాబూరావు చాల బద్మాష్. ఎంతమంది బూములమ్ముతడు ఇట్ల బాబూరావు. ఈ స్థలం నాది. కావాలంటె అరుసుకో! ఏదీ అరుసుకో కుంట ఎట్ల కొన్నవ్!" పండ్లు పటపట కొరుకుతు అన్నాడు.

రవీందర్‌కు ఈ వ్యవహారమంతా తలనొప్పిగా తయారైంది. కోటి రూపాయలు పోసికొన్నాడు! ఈ మోసమేమిటి! రవీందర్ అసలు విషయ మేందో అడుగుదామని అడిగి తేల్చుకుందామని బాబూరావు ఆఫీసుకు వెళ్ళాడు. ఆఫీసుకు తాళమేసివుంది. తర్వాత బాబూరావు ఇంటికి వెళ్ళాడు. ఇంట్లో లేడని తెలిసింది. ఊరికెళ్ళాడు. నాలుగు రోజుల్లో వస్తాడని అన్నారు ఇంట్లోవాళ్ళు. బాబూరావు ఇంటిచుట్టూ తిరగ్గా తిరగ్గా ఒకరోజు పొద్దున ఇంట్లో దొరికాడు. చాల నెమ్మదిగా కూల్‌గా మాట్లాడాడు.

"ఆ భూమి వాడిది కాదండి. రైతుదే. ఇగో ఇట్లానే పేద రైతుల భూములను బోర్డులు పెట్టేసి కబ్జాలు చేసుకుంటున్నారు. మీ భూమి ఎక్కడికీ వెళ్ళదు. కాస్త ఓపిక పట్టండి..." అన్నాడు.

తర్వాత ఎన్నిసార్లు పోయి కలిసినా బాబూరావు అదే జవాబు.

మనిషి చెక్కుచెదిరేవాడు కాదు. చిరునవ్వుతో ప్రశాంతంగా మాట్లాడేవాడు.

"రవీందర్‌గారు! మీకు ఈ వ్యవహారాలన్నీ కొత్త. అందుకే చిరాగ్గా వుంటుంది. మీరు కాస్త ఓపిక పట్టండి. ఆ స్థలం మీదే అవుతుంది!" అంటాడు.

ఆ స్థలం తనదే అయ్యే అవకాశాలు మాత్రం రవీందర్‌కు కన్పించటం లేదు. ఎంతకాలం ఓపిక పట్టటం! నిరాశ నిస్పృహలు ఆవరించాయి. ఏంచేయలేని నిస్సహాయత అతన్ని దహించివేస్తున్నది. బాబూరావు ప్రవర్తన కట్టె విరుగకుండా పాము చావకుండా తయారవుతున్నది రోజు రోజుకు. ఆఖరికి తన డబ్బు-తనకు వాపసియ్యమని అడిగాడు రవీందర్?

"డబ్బా! నాదగ్గరెక్కడుంది. రైతుకిచ్చేసాను కద మీ ముందే-" అన్నాడు బాబూరావు అమాయకంగా ముఖంపెట్టి.

"రైతు ఎక్కడ?-" అని అడిగితే

"ఏమో! నాకేం తెలుసు-" అన్నాడు బాబూరావు.

ఇదంతా జరుగుతుండగా ఒకరోజు రవీందర్‌కు ఆ స్థలం ఒక నవాబు గారిదని తెలిసింది. రవీందర్ ఆ నవాబుని కలుసుకున్నాడు. రవీందర్ చెప్పిందంతా విన్నాడు. కదువులో చల్ల కదలకుండా కూర్చుని వున్న నవాడు పీల్చేహుక్కా పైపునుంచి కండ్లెత్తి రవీందర్‌వైపుదృష్టి సారించాడు.

"బేటా! బాబూరావు చాల బద్మాష్. ఇట్లనే మంది బూములను ఎవరో పేదరైతులను చూపించి వాళ్ళవని చెప్పి అమ్మేసిండు. ఒక్కరికి కాదు- ఒక్కొక్క జాగాను ఇద్దరు ముగ్గురికమ్మి పైస చేసుకుండు. అంతా రిజిస్ట్రేషన్‌కు ముందల్నే చూసుకోవాలె బేటా!..." అన్నాడు నవాబుగారు.

రవీందర్‌కు దిక్కు తోచలేదు. బాబూరావు చేతిలో పడ్డ కోటి రూపాయలు వచ్చేదారి లేదు. కోర్టుకు పోయినా వ్యవహారం సులభంగా తొందరగా తేలుతుందన్న నమ్మకంలేదు. రిజిస్ట్రేషన్ కాగితాలన్నీ దొంగ కాగితాలని తేలింది. "ఇంకేం కోర్టుకు పోతాను"- అనుకున్నాడు రవీందర్.

"నక్సలైట్లను ఆశ్రయిస్తే వ్యవహారం ఓకొలిక్కి రావచ్చును..." అన్నాడు రవీందర్ మేనమామ రాజారావు. అతనికి రాజకీయాలతో పరిచయ



ముంది. నలగని ఖద్దరు బట్టల్లో రాజకీయ నాయకుల వెంట తిరుగుతుంటాడు. రాజారావు పక్కనే రవీందర్ దోస్తు విజయ్ కూర్చొని వున్నాడు.

"ఇవన్నీ ఏమొద్దు గానీ..." అన్నాడు మెల్లిగా.

"మరి ఏం చెయ్యాలి చెప్పు విజయ్!" అడిగాడు రవీందర్ ఆశగా విజయ్‌వైపు చూస్తూ.

"ఎన్నారైలు పరిశ్రమలు పెట్టుకుంటామంటే ప్రభుత్వం జాగాలను కేటాయిస్తున్నది. రవీ! నువ్వు అదెందుకు ట్రై చెయ్యవు!" సలహా ఇచ్చాడు విజయ్.

"ఇది బాగుంది. మొదట్లోనే ఇది చేయవలసింది!" అనుకున్నాడు రవీందర్. కృతజ్ఞతతో విజయ్‌వైపు చూసాడు.

రవీందర్ ఎక్కువ ఆలస్యం చేయకుండా హోమ్ మినిస్టర్‌ను కలవటానికి వెళ్ళాడు. హోమ్ మినిస్టర్ రవీందర్ జిల్లావాడే. తప్పకుండా సాయం చేస్తాడు!- అనుకున్నాడు రవీందర్. నిరాశ నిస్పృహల నుంచి తేరుకున్నాడు. అతన్ని మళ్ళా ఉత్సాహం ఆవరించింది.హోమ్ మినిస్టర్‌కు రవీందర్ తన కార్డు పంపించాడు. హోమ్ మినిస్టర్ వెంటనే రవీందర్‌ను లోపలికి పిలిచాడు. ఆప్యాయంగా లేచి ఆహ్వానించాడు. కలుపుగోలుగా మాట్లాడే మంత్రిని చూసి రవీందర్ తన పని అయిపోయిందనే భావించాడు. ఉత్సాహంగా తన ప్లాననంతా వివరించి చెప్పాడు. మంత్రిగారు చాల శ్రద్ధగా వివరాలు అడిగి అడిగి తెలుసుకుంటూ విన్నాడు. అంతా విని చాల బాగుందన్నాడు.

"మాకు ఎన్నారైల పెట్టుబడులు కావాలె! ఎన్నారైలు పెద్ద సంఖ్యలో వచ్చి ఇక్కడ పరిశ్రమలు పెట్టండి మేం కరెంటు మంచి రోడ్లు భూములు నీళ్లు ఇస్తామని పదేపదే చెప్తున్నాం. వాళ్ళ నాహ్వానిస్తున్నాం. మీరు మాకు కావాలె! దేశాభివృద్ధికి మీ పెట్టుబడుల అవసరం వుంది! బ్రెయిన్ డ్రెయిన్ కాకుండా మాతృభూమి మీద ప్రేమతో ఎన్నారైలు వచ్చి ఇక్కడ అభివృద్ధి పనులు చేపట్టాలె! అదే మేం మా ప్రభుత్వం కోరుతున్నాం. మాటిమాటికి విజ్ఞప్తులు చేస్తున్నాం. కమ్ బ్యాక్! అనే నినాదంతో మేం ప్రోగ్రాం చేస్తున్నాం. మీరు వచ్చారు. చాల సంతోషం! మీక్కావల్సిన సౌకర్యాలన్నీ కల్పిస్తాం! మాక్కావల్సిందీ మీ వంటివాళ్ళే...!" మంత్రిగారు ఏకధాటిగా నవ్వుతూ చెప్పాడు.



"థ్యాంక్యూ! థ్యాంక్యూ వెరీమచ్" అన్నాడు రవీందర్ మధ్యలో మంత్రి గారు కాస్త గ్యాప్ ఇయ్యగానే.

హోమ్ మంత్రిగారు చిరునవ్వు నవ్వాడు.

"ముఖ్యమంత్రిగారు ఎన్నారైలకు వాళ్ళ పరిశ్రమల స్థాపనకు పూర్తి సహకారం ఇచ్చేందుకు రెడీగా వున్నారు. మీకు తొందరలోనే స్థలం కేటాయించే ఏర్పాటు చేస్తాం. ఎన్నారైలకియ్యాలనే కొన్ని వందల ఎకరాల భూములను గుర్తించి పక్కన పెట్టాం. భూమి- నో ప్రాబ్లెమ్? అతి తక్కువ ధరకే ఇస్తాం!... రవీందర్‌గారు! మీరు మళ్ళా కలవండి. మీ పని అయిపోతుంది. ఫార్మాలిటీలు చూడమని నేనిప్పుడే నా శాఖ సెక్రటరీకి చెప్తాను" అన్నాడు మంత్రిగారు. అతని ముఖం ప్రసన్నంగా వుంది.

రవీందర్ పనయిపోతుందని...కాదు కాదు... అయిపోయిందనే సంతోషించాడు.మళ్ళా రెండు రోజులకే హోమ్ మంత్రిగారి ఆఫీసుకు వచ్చాడు. "పనయిపోయి వుంటుంది! భూమి కాగితాలు తీసుకపోవాలె యీ రోజు" అనుకొని వచ్చాడు రవీందర్. మంత్రిగారి ఆఫీసు వెయిటింగ్ రూమ్‌లో మూడు గంటలు కూర్చున్నంక "ఈరోజు మంత్రిగారు రారు, రైతుబాట ప్రోగ్రాంకు తన జిల్లాలోని పల్లెటూళ్లకు పోయా"రని తెలిసింది. రవీందర్‌లో నిరాశ ఆవరించింది. "ఇంతదానికే నిరాశపడకూడదు-" అనుకొని గట్టిగా ఊపిరితిత్తుల్లోకి గాలిపీల్చాడు రవీందర్. ఇంటివైపు బయలుదేరాడు.

రవీందర్ కారు దిగి ఇంట్లోకి నడుస్తూ చుట్టూరా చూసాడు. పచ్చగా వుండే లాన్ ఎండిపోయి వుంది. మొక్కలవైపు చూసాడు. వాడిపోయి వేలాడుతున్నాయి. కోపంగా లోపలికి నడిచాడు రవీందర్.

'మీరా!-" గట్టిగా అరిచాడు.

"ఏంటండీ!-" నిద్రమబ్బుతో వచ్చింది మీరా.

"ఏమిటా నిద్ర ఈ టైమ్‌లో-" కర్కశంగా ధ్వనించింది అతని గొంతు.

"ఏం చేయాలండి! పొద్దుపోక పడుకున్నాను" ఆవలింత తీసింది మీరా.

పొద్దుపోకపోతే అట్ల తోటవైపు చూడొచ్చు కద! లాన్ అంతా ఎండిపోయింది. మొక్కలు వాడిపోయాయి-"

"వెయిటింగు!-" ఎప్పటివరకో రవీందర్‌కు అంతు బట్టలేదు. రోజులు నెలలుగా నెలలు సంవత్సరాలుగా మారాయి. ఉత్సాహంగా ధైర్యంగా ఆరోగ్యంగా వుండే రవీందర్‌లో నిరుత్సాహం కమ్ముకుంది. ధైర్యం కోల్పోయాడు. అతనిలో నిరాశ చోటు చేసుకుంది. ప్రతిదాన్ని శంకించటం మొదలుపెట్టాడు. ఆత్మవిశ్వాసం అడుగంటింది. ఎప్పుడూ ఆరోగ్యంగా ఉరుకులు పరుగులుగా వుండే రవీందర్ మెల్లిగా నడుస్తున్నాడు. అడుగులు భారంగా పడ్తున్నాయి. నడుం వంగిపోయింది. భుజాలు వాలిపోయాయి. ముఖం పాలిపోయింది.

"నీళ్ళు సరిగ్గా రావటం లేదండి. వచ్చిన కాస్త నీళ్ళు స్నానానికీ వాటికీ సరిపోతున్నాయి. వంటకీ తాగటానికి నీళ్ళు కొంటున్నాను".

"బోర్ బావి వుంది కద!-" ఆశ్చర్యపోయాడు రవీందర్.

"బోర్ మోటర్ చెడిపోయి వారం రోజులైందండి. మెకానిక్‌ను పిలిస్తే ఇంకా రాలేదు. ఇదిగో వస్తున్నాను అదిగో వస్తున్నానంటాడు రాడు-"

ఇది విని రవీందర్ కోపం దిగిపోయింది. అతని ముఖం గంభీరంగా మారిపోయింది. మీరా మీద జాలి వేసింది.

"సరే! పద ఆకలిగా వుంది" అన్నాడు మెల్లిగా.

మళ్ళా రెండు రోజులకు హోమ్ మినిస్టర్ రాజధానిలోనే వున్నాడని తెలుసుకొని రవీందర్ అపాయింటుమెంట్ తీసుకొనిపోయాడు. హోమ్ మినిస్టర్ అర బయట వెయిటింగ్ రూమ్‌లో రవీందర్ పిలుపు కోసం ఎదిరిచూస్తూ కూర్చున్నంక పి.ఏ. బయటికి వచ్చాడు.

"సార్! మంత్రిగారు ఎమర్జెన్సీ మీటింగ్ అని ముఖ్యమంత్రిగారి దగ్గరికి వెళ్ళారు. ఇప్పుడే రారు. వచ్చినా కలిసే టైమ్ వుండదు. వెంటనే ఏయిర్ పోర్టుకు పోతారు. అమెరికాలో ఎన్నారైలతో భేట్ ప్రోగ్రాం వుంది. రెండు వారాల వరకు అక్కడే వుంటారు. పి.ఏ. మాటలు విని రవీందర్‌కు కోపం వచ్చింది. ఏం చేయలేక ఆ కోపం నీరసంగా మారి అతన్ని ఆవరించింది. మెల్లిగా అడుగులు వేస్తూ బయటికి నడిచాడు. "మిని స్టర్ వచ్చేంతవరకు వెయిట్ చెయ్యాలె! చేసేదేముంది!" నిశ్శబ్దం గా నిట్టూర్చాడు రవీందర్.

రెండు వారాల తర్వాత రవీందర్ హోమ్ మినిస్టర్ ఆఫీసుకు వెళ్ళాడు. రెండంటే రెండే నిమిషాలు మినిస్టర్‌ను కలిసే అవకాశం ఇచ్చాడు పి.ఏ. అతికష్టంగా. రవీందర్‌ను తన చేంబర్‌లో చూడగానే హోమ్ మినిస్టర్ లేచి నిల్చున్నాడు. చిరునవ్వు నవ్వాడు. ఆత్మీయంగా పలక రించాడు.

"సారీ! రవీందర్‌గారు! నేనిక్కడ లేను. ఎన్నారైల స్పందన అద్భుతంగా వుంది. అమెరికాలోని ఇండియన్స్ ఈ స్టేట్‌లో ఎంతో డబ్బు ఇన్వెస్ట్ చేయటానికి ముందుకు వచ్చారు. నేను పోయిన ట్రిప్ విజయవంతమైంది. అయితే వాళ్ళందరికీ కావల్సిన వసతులు కల్పించే పనుల్లోనే వున్నాన్నేను. చట్టాలు ప్రజాభిప్రాయాలు ప్రతిపక్షం పార్టీలు- అని ఎన్నో గొడవలుంటాయి మాకు. అవన్నీ అడ్డంకులు తొలగిపోగానే మీకు కావాల్సిన సహాయం చేయటానికి సిద్ధంగా వున్నాం. అంతవరకు మీరు వెయిట్ చెయ్యాలె" అని సవినయంగా చెప్పుకున్నాడు.

"వెయిటింగు!-" ఎప్పటివరకో రవీందర్‌కు అంతు బట్టలేదు. రోజులు నెలలుగా నెలలు సంవత్సరాలుగా మారాయి. ఉత్సాహంగా ధైర్యంగా ఆరోగ్యంగా వుండే రవీందర్‌లో నిరుత్సాహం కమ్ముకుంది. ధైర్యం కోల్పోయాడు. అతనిలో నిరాశ చోటు చేసుకుంది. ప్రతిదాన్ని శంకించటం మొదలుపెట్టాడు. ఆత్మవిశ్వాసం అడుగంటింది. ఎప్పుడూ ఆరోగ్యంగా ఉరుకులు పరుగులుగా వుండే రవీందర్ మెల్లిగా నడుస్తున్నాడు. అడుగులు భారంగా పడ్తున్నాయి. నడుం వంగిపోయింది. భుజాలు వాలిపోయాయి. ముఖం పాలిపోయింది.

"భారతీయుల్లో ఆత్మవిశ్వాసం లేదు. ఆరోగ్యంగా వుండరు. కండబలం బొత్తిగా లేదు. నీరసంగా ఈసురోమని ఏ పనికీ ఒంగరు!" అని మాట్లాడే రవీందర్ ఇప్పుడు "మన చేతిలో ఏం లేదు!-" అనే రాజీ వ్యవహారాన్ని నేర్చుకున్నాడు. రవీందర్ పరిస్థితిని చూసిన మీరాకు బెంగ పట్టుకుంది. రవీందర్ ఇక్కడే వుంటే ఏమైపోతాడో యేమోనని భయపడింది.

"ఏమండి! మనకు గ్రీన్ కార్డు ఇంకా వుంది. తిరిగి వెళ్ళిపోదామండీ!" అంది మీరా.

అదే భావం అతని కళ్ళల్లో కనిపించి ఆమె సంతృప్తి చెందింది.